www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 16 డిసెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



## అమరజీవి త్యాగాలు మరువరానివి:జెసి

నివాళులర్పిస్తున్న అధికారులు

**ప్రజాశక్తి-నెల్లూరు:** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆర్ కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య లతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి షఫీ మాలిక్, కలెక్టరేట్ సిబ్బంది, బిసి సంక్షేమ శాఖ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోడు పట్టదా..!

జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం నేటి ఉదయం 10.30 గంటలకు నూతన జెడ్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశంలో ప్రధాన అజెండాలు పక్కకు పోయి తూతూ మంత్రంగా అజెండాను జిల్లా అధికారులు రూపొందించారన్న వాదనలు వినిపిస్తున్నాయి. అజెండాలో పంచాయితీరాజ్, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ, స్త్రీ సంక్షేమం, పశుసంవర్ధక శాఖ, చేనేత, జౌళి శాఖల అంశాలను మా..తమే ప్రస్తావించారు. ఓ వైపు సాగునీరు లేక మరో వైపు తుపాన్ కారణంగా భారీగా నష్టపోయిన వ్యవసాయ రంగం అతలాకుతలమైంది. ఆ రంగాన్ని అధికారులు విస్మరించడం దారుణం. తుపాన్ వల్ల రైతులకు కలిగిన నష్టం, ప్రభుత్వ సాయం, సాగునీటి అంశాలపై సభలో నిలదీసే ఒడుకు ప్రజాప్రతినిధులు సిద్ధం అవుతున్నారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై గళం వినిపిస్తారా.. లేక సమావేశాన్ని మమా అనిపిస్తారా..

నెల్లూరు జెడ్‌పి హాలు భవనం (ఫైల్ ఫోటో)

**నెల్లూరు-ప్రజాశక్తి ప్రతినిధి**

జిల్లాలో ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో నేడు జిల్లా పరిషత్ సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలో స్థానికంగా నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. ఇటీవల జిల్లాలో సంభవించిన మిచౌంగ్ తుపాన్ ప్రభావం తీవ్ర ప్రభావం చూపింది. వ్యవసాయ శాఖపై తీవ్ర నష్టం చూపింది. అదే విధంగా విద్యుత్ రంగాన్ని అతలాకుతలం చేసింది. ఇరిగేషన్ శాఖ పరిధిలోని చెరువులు దెబ్బతినడం, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన రహదారులు దెబ్బతినడం, మత్స్యశాఖకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. ఇటువంటి పరిస్థితుల్లో జరుగుతున్న జెడ్‌పి సమావేశం ఆయాశాఖలపై చర్చ జరిపి జిల్లాలో ఎక్కడెక్కడ నష్టం చేకూరింది. రైతులను ప్రభుత్వం ఎలా ఆదుకున్నారు అన్న అంశాలపై ప్రజాప్రతినిధులు చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇందుకు భిన్నంగా అలాంటి అంశాలేమీ అజెండాలో పొందుపరచకుండా తూతూ మంత్రంగా పంచాయతీరాజ్, విద్య, వైద్యం, ఐసిడిఎస్, పశు సంవర్ధక శాఖ, చేనేత, జౌళి శాఖలకు సంబంధించిన అంశాలను చేర్చడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన అంశాల అజెండాలో లేకుండా ఇతరములని పేర్కొని అధికారులు చేతులు దులుపుకున్నారు. ప్రజా సమస్యలపై కొందరు ప్రజా ప్రతినిధులు గళమెత్తేందుకు సిద్ధపడుతున్నారు. ఇటీవల జరిగిన ఐఎబి సమావేశంలో వైసిపి నుంచి

**..నేడు జెడ్‌పి సమావేశం**
**..ప్రభుత్వాన్ని నిలదీయనున్న ప్రజాప్రతినిధులు**

బయటకు వచ్చిన ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తదితరులు ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ శాఖ, రైతులు, సాగునీటి ఇబ్బందులపై సమావేశంలో ప్రధాన అజెండాగా ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది.70 వేల ఎకరాల్లో నారు, నారుమళ్ళు దెబ్బతిన్నాయి. ఇప్పటికే ఎకరాకు రూ.10 నుంచి15 వేల రైతులు ఖర్చు చేసిఉన్నారు. ఇవేమీ పరిగణలోకి తీసుకోకుండా 80 శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వం మాట్లాడుతుంది. ఈ విషయంపై సమావేశంలో ప్రజాప్రతినిధులు తమ గళం వినిపించనున్నారు. జిల్లాలో భారీగా వర్షపాతం నమోదు అయినప్పటికీ సోమశిల ప్రాజెక్టులోకి, కండలేరు ప్రాజెక్టులోకి నీరు పెద్దగా చేరలేదు. కేవలం 36 టిఎంసిలు మాత్రమే ప్రాజెక్టులో నీరు నిల్వ ఉన్నాయి. విద్యుత్తు శాఖకు సంబంధించి అనేక చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. వీటి విషయంలో ప్రభుత్వం ఏమి చేసిందన్న అంశంపై చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. నేడు జరగనున్న జెడ్‌పి సమావేశంపై ప్రజాప్రతినిధులు ఏ తరహాలో వ్యవహరించనున్నారో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, స్థానికులు

## 53, 54 డివిజన్ల పరిధిలో ప్రభుత్వ బ్యాంకు వెంటనే ఏర్పాటు చేయాలి

**ప్రజాశక్తి-నెల్లూరు**

53, 54 డివిజన్ల పరిధిలో ప్రభుత్వ బ్యాంకు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం 53వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వరపురం సెంటర్ నుండి నల్ల కాలువ వద్దనున్న సచివాలయం వరకు భారీ నిరసన ర్యాలీ, అనంతరం ధర్నా కార్యక్రమాన్ని స్థానిక మహిళలు ప్రజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, ఐద్వా జిల్లా కార్యదర్శి సభ్యులు షేక్ మస్తాన్‌బీ, నగర కార్యదర్శి కత్తి పద్మ, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, పి.సూర్యనారాయణ ప్రసంగించారు.53, 54వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం,గాంధీ గిరిజనకాలనీ జనార్దన్ రెడ్డి కాలనీ, భగత్ సింగ్ కాలనీ ప్రాంతాలలో లక్ష మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారన్నారు. చిన్న బ్యాంక్ గా ఏర్పాటు చేసుకొని దానిని అభివృద్ధి చేసుకున్న తర్వాత అన్యాయంగా వెంకటేశ్వర పురం నుండి నవాబు పేటకు తరలించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. స్థానిక ప్రజలు బ్యాంకు లావాదేవీలు జరుపుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒక్కసారి బ్యాంకుకు వెళ్లి రావాలంటే 80 రూపాయలు ఆటో ఛార్జీ అవుతుందన్నారు. రోజుల తరబడి పనులు మాను కొని బ్యాంకుకు తిరాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వెంకటేశ్వరపురంలో ఉన్న కెనరా బ్యాంకు ను తరలించే సందర్భంలో మంత్రిగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. ఖాతాదారులకు తెలియ కుండా, సమాచారం ఇవ్వకుండా, ఆమోదం తెలుపకుండా అక్రమంగా బ్యాంకును తరలించారన్నారు. 53, 54 డివిజన్ల పట్ల వైసిపి పాలకులు నిర్లక్ష్య ధోరణి విడనాడాలని అన్నారు. తక్షణమే ప్రభుత్వ బ్యాంకు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకు ఏర్పాటు చేసేంతవరకు తమ ఉద్యమం కొనసాగుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, బీపీ నరసింహా, శాఖ కార్యదర్శులు ఎస్ వెంకటేశ్వర్లు, షేక్ జాఫర్, మహిళా సంఘం నాయకులు షకీలా,పద్మ, రాజేశ్వరి, భార్గవి, ఖాదరమ్మ, మంజులమ్మ, సుశీలమ్మ, షబ్బీర తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట ఆశాల వంటావార్పు

**ప్రజాశక్తి-నెల్లూరు:** ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, రాజకీయ నాయకుల వేధింపులు అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాంబ్ చేస్తూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రెండవ రోజు ధర్నా కార్యక్రమం చేపట్టారు. వినూత్నరీతిలో కలెక్టరేట్ ఎదుట ఆశాలు వంటావార్పు కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేశారు. ఈ రెండో రోజు కలెక్టర్ కార్యాలయం వద్ద వంటావార్పు అనంతరం కలెక్టరేట్ పరిపాలన విభాగం అధికారి షఫీదృష్టికి అపరిష్కృత సమస్యలను ఆశా యూనియన్ నాయకులు తీసుకెళ్లారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఏపి ఆశావ ర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును అనుసరించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని టిఎ, డిఏలు ఇవ్వాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశాలు కలెక్టర్ కార్యాలయం వద్ద తలపెట్టిన 36 గంటల ధర్నాలో భాగంగా రెండవ రోజు వంట వార్పు కార్యక్రమం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సిపిఎం నగర కమిటీ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశ వర్కర్స్ కి వేతనాలు పెంచుతామని, పని భారం తగ్గిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పి నేడు ఆ హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా ఈ ప్రభుత్వం వ్యవహరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్స్ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆశ వర్కర్స్ ధర్నాకు ఎస్ డబ్ల్యు ఎఫ్, మెడికల్ అండ్ హెల్త్, డివైఎఫ్ఐ, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, మహిళా సంఘం, పండ్ల మార్కెట్ అమాలి వర్కర్స్ పలు సంఘాలు మద్దతు తెలిపి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. అన్నపూర్ణమ్మ, కే. విజయమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీ వి ప్రసాద్, ఎం రాజశేఖర్, పద్మ, సతీష్, సంపూర్ణమ్మ, కట్టా సుబ్రహ్మణ్యం, సునీల్, కామాక్షమ్మ, సురేష్, రమణ, అల్లాడి గోపాల్, కే. పెంచల నరసయ్య, కత్తి శ్రీనివాసులు, బసవయ్య, సంపూర్ణమ్మ, సూరి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మధుసూధన, మేరీ, వసుంధర, అరుణ, భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.

వంటా వార్పు చేస్తున్న ఆశాలు

## ఎంఎల్‌సి సాబ్జీ మృతి బాధాకరం

**-సంతాపం ప్రకటించిన సిపిఎం జిల్లా కమిటీ**

**ప్రజాశక్తి-నెల్లూరు:** ఉపాధ్యాయుల, ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసిన పోరాటయోధుడు ఎంఎల్‌సి సాబ్జీ మృతి ఎంతో బాధాకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. శుక్రవారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన సిపిఎం జిల్లా కమిటీ విడుదల చేసింది. భీమవరంలో జరుగుతోన్న అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏలూరు నుంచి కారులో ప్రయాణం చేస్తు పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఈ ప్రమాదంలో త్రీవంగా గాయపడిన ఎంఎల్‌సి సాబ్జీ ఘటనా స్థలం వద్దనే మృతి చెందడం శోచనీయమన్నారు. ఎంఎల్‌సి సాబ్జీ మృతికి సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం ప్రకటించిందన్నారు.

## నిరంతరం ప్రజాసమస్యలపై పోరాటం

**ప్రజాశక్తి-నెల్లూరు:** మార్కెట్‌లో హమాలీ కార్మికుడిగా పనిచేస్తున్నప్పటికీ సిపిఎం అభ్యున్నతికి ప్రత్యేకంగా కృషి చేస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసే అభ్యుదయ వాధి దుగ్గన బోయిన కృష్ణమూర్తి అలియాస్ మార్కెట్ కృష్ణ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం వేదాయ పాళెం ప్రాంతంలోని మన్సూర్ భవన్‌లో దుగ్గన బోయిన కృష్ణమూర్తి 7వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా సిపిఎం రూరల్ కార్యాలయంలో మార్కెట్ కృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేదాయ పాలెం,జ్యోతి నగర్ ప్రాంతాలలో సిపిఎం అభివృద్ధికి ప్రత్యేకమైన కృషి చేశారన్నారు. కార్యక్రమంలో కిన్నెర కుమార్, కొండ ప్రసాద్, దేవతాటి సంపత్ కుమార్, ఎస్‌కె కాలేషా, సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ

**ప్రజాశక్తి-కందుకూరు:** తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు చేపట్టిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం కందుకూరు నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. పట్టణంలో ప్రధానంగా ముస్లిం కాలనీల్లో పది రోజుల నుంచి ఆయన కలియ తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీ మినీ మేనిఫెస్టోను వివరించే కార్యక్రమమే అయినప్పటికీ... దానికి సంబంధించిన కరపత్రాలు పంచడం తోపాటు ప్రజల సమస్యలు బాధలు తెలుసుకోవడానికి నాగేశ్వరరావు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తున్నారు. నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ఓపికగా వింటున్నారు. చిన్న చిన్న సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తుండడంతో ముస్లిం కుటుంబాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎదురవుతున్న సమస్యలను లోతుగా తెలుసుకుని, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో వెనువెంటనే వాటిని పరిష్కరిస్తామని నాగేశ్వరరావు భరోసాఇస్తూ ముందుకు సాగుతున్నారు. మళ్లీ చంద్రబాబు నాయుడు వస్తే ఆ పథకాలన్నీ తిరిగి అమలు చేస్తారన్న నమ్మకం ఉందని మహిళలు ఘంటాపదంగా చెప్పారు.రాబోయే ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే, కందుకూరు ప్రాంతాన్ని రోల్ మోడల్ గా చేసేందుకు శక్తి వంచన లేకుండా కషి చేస్తానని హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

## డబుల్ సెంచరీ దాటిన 'ప్రకాశం' విద్యార్థుల ప్రాంగణ ఎంపికలు

**ప్రజాశక్తి-కందుకూరు:** 208 మంది ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు, తమ ఫైనల్ ఇయర్ మొదటి సెమిస్టర్ పూర్తయ్యే నాటికి, వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు అయినటువంటి విప్రో, ఇంపార్, యంకోర్, కనెక్ట్, సి.జి.ఐ, ఎక్సెల్ ఆర్‌లలో ఉద్యోగ అవకాశాలను పొందినట్లు కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ తెలిపారు. వివిధ మల్టీ నేషనల్ కంపెనీలలో పని చేసిన అనుభవం కన్నా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తాను పోషించిన పాత్ర తనకు చాలా తృప్తిని, ఆనందాన్ని కలిగించాయన్నారు శ్రీనివాస్. తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు మంచి విద్యతో పాటు ఉద్యోగ భరోసా కల్పించడమే తన ధ్యేయమన్నారు. రాబోయే రోజుల్లో తనకున్న కార్పొరేట్ సంబంధాలతో మరిన్ని ప్రాంగణం ఎంపికలను కళాశాలలో నిర్వహిస్తామన్నారు.ఉద్యోగ అవకాశం పొందిన విద్యార్థులతో ఫొటోషూట్‌లో పాల్గొన్న కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య విద్యార్థులతో, తమ కళాశాల అందించిన అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించినందుకు విద్యార్థులను అభినందించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగ మాంద్యం ఉన్న ఈ తరుణంలో అధిక సంఖ్యలో ప్రకాశం విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంలో శ్రీనివాస్ రచించిన సమర్థ ప్రణాళికలు, వాటిని అమలు పరిచిన విధానమే కీలక భూమిక పోషించాయన్నారు. ఘన విజయాలు సాధించడంలో తమకు వెన్నుముకగా ఉండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న తమ కళాశాల అధ్యాపకుల పాత్రను మరువలేమన్నారు.ఉద్యోగం పొందిన విద్యార్థులు మాట్లాడుతూ, క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ నుండి ప్రాంగణ ఎంపిక తుది దశ వరకు తమ కళాశాల అందించిన సహాయ సహకారాల ద్వారా ఈ విజయాన్ని అందుకోగలిగామన్నారు. 16 సంవత్సరాలు హెచ్.సి.ఎల్ లో పనిచేసిన అనుభవం ఉన్న తమ కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రిటర్న్ ఎగ్జామ్స్, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్, హెచ్.ఆర్ ఇంటర్వ్యూస్ లాంటి దశలను విజయవంతంగా ఛేదించడానికి, చేసిన దిశా నిర్దేశం తమకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. స్వతహాగా డైరెక్టర్ అయినప్పటికీ ప్లేస్ మెంట్ సెల్లో కీలక పాత్ర పోషించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన శ్రీనివాస్‌కు విద్యార్థులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ వరపర్ల హరిబాబు, ఏ.ఓ దాసరి కొండల రావు, వివిధ డిపార్ట్మెంట్ల ప్లేస్మెంట్ కో ఆర్డినేటర్స్ బాలకష్ణ, గద్దె సురేష్, ఎన్ మాధవ, కొల్ల కోటయ్య, శ్రీనివాస రెడ్డి, షరీఫ్, హెచ్.ఓ.డిలు విద్యార్థులతో పాటు పాల్గొన్నారు.



## తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాశక్తి-కందుకూరు :** ప్రభుత్వాలు మారుతున్న తపాలా ఉద్యోగుల సమస్యలు తరతరాలుగా పేరుకు పోతున్నాయని అఖిలభారత గ్రామీణ తపాలా కేంద్ర ఉద్యోగ సంఘాలైన ఎన్‌యు జిడిఎస్, ఏఐజీడిఎస్యు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రెండు సంఘాల పిలుపుమేరకు ఈనెల 12 నుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా కందుకూరు పోస్ట్ ఆఫీస్ దగ్గర శుక్రవారం ధర్నా జరిగింది. ధర్నాను ఉద్దేశించి ఆ సంఘాల నాయకులు తిరుమల శెట్టి నరసింహారావు పాకల మాధవరావు ఉన్నం వాణిలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న సంస్థ ఒక్క పోస్టల్ డిపార్ట్మెంట్ మాత్రమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న పోస్టల్ ఉద్యోగులను బిక్షగాళ్లుగా మారుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్టల్ ఉద్యోగుల కోరికలు నెరవేర్చటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు. పని భారం పెరుగుతుంది కానీ అందుకు అనుగుణంగా జీతాలు పెంపు లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఆ సంఘాల నాయకులు జి వి ఎస్ వి ప్రసాద్, డి.పద్మావతి, జి.మహేష్, వి.భువనేశ్వరి, పి.రామ్ మోహన్ రావు, బాబ్ జాన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నినాదాలుచేస్తున్న ఉద్యోగులు

## యాజమాన్య పద్ధతులను పాటించాలి

**ప్రజాశక్తి-కందుకూరు:** పొన్నలూరు మండల పరిధిలోని చవటపాలెంలో పొగాకు రైతులకు పొగాకులో పురుగు మందుల అవశేషాలు,అన్య పదార్థాలు, తలత్రుంచుట, చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు శిక్షణ సదస్సులో వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో 26వ పొగాకు బోర్డు వేలం కేంద్రం నిర్వహాణాధికారి చిన రామ్ మీనా మాట్లాడుతూ నారును తగిన సమయం లో పొలంలో నాటాలని పేర్కొన్నారు. సమగ్ర సస్య రక్షణ చర్యలు ,ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటిస్తూ మంచి దిగుబడులతో పాటు నాణ్యమైన పొగాకును ఉత్పత్తి చేయొచ్చు అని తెలిపారు. విచ్చలవిడిగా పురుగుమందులు వాడటం వలన వచ్చే అనర్థాలు వివరించారు. ఐటిసి మేనేజర్ వెంకట రావు మాట్లాడతు రసాయనిక ఎరువులు ,పురుగు మందులు వాడకం లో తగు జాగ్రత్తలు పాటించాలని ప్రధానం గా జీవామతం ఎరువులను పచ్చిరొట్ట ఎరువులు వాడాలి అన్నారు.కార్యక్రమంలో జిపిఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాస్, పొగాకు రైతులు, పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

పంటను పరిశీలిస్తున్న దృశ్యం

## 17న జాతీయ పెన్షనర్ల దినోత్సవం

**ప్రజాశక్తి-నెల్లూరు:** స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్స్ భవనంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీన ప్రభుత్వ పెన్షనర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పివివిఎన్ మూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కార్పోరేషన్ కమిషనర్ వికాస్‌మర్మత్, మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథులు గా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

## నేడు అవగాహన ర్యాలీ

**ప్రజాశక్తి-నెల్లూరు:** ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా నగరంలో నేడు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఈ ర్యాలీకి ముఖ్యఅతిధిగా జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ హాజరు కానున్నట్లు ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్‌ఇ వి.విజయన్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని విద్యుత్తు భవన్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వరకు జరగనున్న ఇంధన పొదుపు వారోత్సవాలు జిల్లాలో విజయవంతం గా నిర్వహిస్తున్నామన్నారు.

పోస్టరును ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డి

## పోస్టరు ఆవిష్కరణ

**ప్రజాశక్తి-కందుకూరు:** శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ సాహిత్య కళ ఉత్సవాల కరపత్రాన్ని, వాల్ పోస్టరును శుక్రవారం తన కార్యాలయంలో ఆ వేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ శ్రీ కళావేదిక తెలుగు సాహిత్య అభివద్ధికి సూచిక అని అన్నారు. ఈ నెల 16,17తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా లోని, తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్లో ఏక బిగిన 30 గంటల 30 నిమిషాల 30 సెకండ్ల కాలంలో, నిర్విరామంగా కవితా గోస్టులు, సాహిత్య సేవ జరగడం ఎంతో అభినందనీయ మన్నారు, ఈ సాహిత్య యజ్ఞంలో వెయ్యి మంది సాహితీ వేత్తలు పాల్గొననుండడం తనను అబ్బురపరిచిందన్నారు. శ్రీ శ్రీ కళావేదికకు జాతీయ అధ్యక్షురాలుగా ఈశ్వరి భూషణం అత్యంత అంకితభావంతో పనిచేస్తున్నారని, ఉపాధ్యాయురాలుగా, కవయిత్రిగా రచయిత్రిగా, ఆమె బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తుండటం ఎంతో ఆనందదాయకమన్నారు.

## విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి

**ప్రజాశక్తి-గుడ్లూరు:** మండలంలోని నాయుడుపాలెం పాత చెరువు వద్ద పొలాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇటీవల తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు స్తంభం నేలకొరిగింది. ఈ క్రమంలో అక్కడ విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచింది. దీంతో చుట్టుపక్కల పొలాలకు విద్యుత్ లేక, నీళ్లు అందించే మార్గం లేక ఎండిపోతున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో వరి సాగు చేస్తున్న రైతులు తమ పొలం ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సదరు రైతులు విద్యుత్ శాఖ లైన్‌మెన్ కు చెప్పడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతుల బాధలను అర్థం చేసుకొని వెంటనే ఆ స్తంభాన్ని సరిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.

## అంబులెన్స్ ప్రారంభం

**ప్రజాశక్తి-నెల్లూరు**

సంస్కార సేవ ట్రస్టు వారి అంబులెన్స్ ద్వారా ప్రజలకు జిజిహెచ్ నుంచి నగర పరిధిలో వైద్య శాలల వరకు ఉచిత సేవ చేసేందుకు ఏర్పాటు చేసిన వాహనాన్ని నగర డిఎస్‌పి డి. శ్రీనివాసులరెడ్డి ప్రారంభించారు. సుమారు 15 సంవత్సరాలుగా అంబులెన్స్ సేవలో అనుభవం గడించిన చేవూరు వెంకటస్వామి ప్రజలకు సేవలు చేయాలన్న సంకల్పంతో సంస్కార సేవ ట్రస్టు ప్రారంభించారు. ఈ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రజలకు సేవలు చేయాలని అంబులెన్స్ ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు.

## అంగన్‌వాడీలకు సిఎం చేసిన హామీ అమలు చేయాలి

**ప్రజాశక్తి-నెల్లూరు:** ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రలు చేస్తూ నేను ఉన్నాను.. నేను విన్నాను.., మాటతప్పను.. మడిమ తిప్పనంటూ అంగన్‌వాడీలకు చేసిన హామీలను ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మహిళా, శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. ఓ పక్క మంచు.. మరో పక్క చిరుజల్లులు కురుస్తున్నప్పటికీ అంగన్‌వాడీలు గొడుగులు వేసుకొని కొంత మంది, మరి కొంత మంది ప్లకార్డులను తలపై పెట్టుకొని నిరవధిక సమ్మె శిబిరంలో కూర్చొని ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీలు ఐసిడిఎస్ కార్యాలయం నుంచి వానలో తడుస్తూ జిజిహెచ్ వరకు , అక్కడ నుంచి తిరిగి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసుకున్న నిరవధిక సమ్మె శిబిరం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరానికి సిపిఎం నగర, రూరల్ కార్యదర్శులు కత్తి శ్రీనివాసులు, బత్తల కృష్ణయ్యలు చేరుకొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వైసిపికి చెందిన నాయకులు అంగన్‌వాడీల గురించి పత్రికల్లో రాయలేని విధంగా మాట్లాడటం సరికాదన్నారు. ఇది చాలదన్నట్లు ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల తాళాలు పగులగొట్టి సరుకులను దొంగతనంగా సచివాలయాలకు తరలించడం హేయమైన చర్య అని విమర్శించారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై అసత్యపు ఆరోపణలతో ఎదురుదాడి చేయడం ఈ ప్రభుత్వ నీతిమాలిన చర్యకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడకుండా జోరు వానలోనూ సమ్మెను కొనసాగిస్తున్న అంగన్వాడి అక్క చెల్లెమ్మల పోరాటానికి సిపిఎం సంపూర్ణ సహకారం అందిస్తుందనివారు తెలిపారు.కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలే వెంగయ్య , రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్, శ్రామిక మహిళ రూరల్ కార్యదర్శి షేక్ షాహినా బేగం, ఎల్‌ఐసి నాయకులు బలరాం, ఐద్వా నగర కార్యదర్శి కె.పద్మ సిఐటియు సీనియర్ నాయకులు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కందుకూరు**

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె రెహానా బేగం, శేషమ్మ శుక్రవారం కందుకూరు ప్రాజెక్టు వద్దకు వచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలను ఉద్దేశించి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలందరూ ఐక్యంగా ఉన్నారని సమస్య పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగింది అని తెలియజేశారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు తహశీల్దార్ కార్యాలయం వద్ద నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె రెహాన్ బేగం, సహాయ కార్యదర్శి శేషమ్మ, కందుకూరు ప్రాజెక్టు నాయకులు ఎస్. కె రహమతున్నీ బేగం, రాజేశ్వరి, ఎస్. సరస్వతి, ఏ అనురాధ సిఐటియు నాయకులు ఎస్సే గౌస్ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.సమ్మెకు ఎఐటియుసి నాయకులు సురేష్, బాలకోటయ్య, ఆనంద మోహన్, మహిళా సంఘం నాయకులు ఎస్.కెమున్వర్ సుల్తానా, ఎం.పద్మ, సిఐటియు నాయకులు డి.రామ్మూర్తి, ఎస్.పవన్ పాల్గొన్నారు.

జోరు వర్షంలో సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు

**ప్రజాశక్తి-ఉలవపాడు**

అంగన్వాడీల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలకు పోకుండా పరిష్కరించడానికి ముందుకు రావాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె రెహానా బేగం డిమాండ్ చేశారు.ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మె నేటికి నాలుగో రోజు చేరింది. ఈరోజు సమ్మె శిబిరానికి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీకుమార్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కే రెహానా బేగం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దువ్వూరి జాన్ లు వచ్చి సమ్మెకు సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు మాట్లాడారు. సిఐటియు ఉలవపాడు, గుడ్లూరు మండల అధ్యక్షులు వాకాలతారెడ్డి, ఎస్.కె. పద్మజ, కత్తి బుజ్జమ్మ, పర్రె తిరుపతమ్మ, డి రమాదేవి, ఎం. పద్మ, గీత, సురేఖ, మాధవి, సి. హెచ్. పద్మజ, కే శైలజ,వరలక్ష్మీ, వసంత తదితరులు పాల్గొన్నారు.

## సినీ దర్శకులు బాపు జయంతి

**ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:** తెలుగు సాహితీవనంలో ఎన్నటికీ వాడిపోని అక్షర సుమాలు బాపు బొమ్మల్ని నెల్లూరు నగర ట్రాఫిక్ సిఐ కొండూరు వేమారెడ్డి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరు మూలపేట లోని వేద సంస్కృత పాఠశాలలో బాపు జయంతి సందర్భంగా విద్యార్థులకు "బాపు జీవిత చరిత్రపై" వకత్వ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ముందుగా బాపు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మళ్లీ తుపాన్ భయం..

**నెల్లూరు-ప్రజాశక్తి ప్రతినిధి** : మిచాంగ్ తుపాన్ సృష్టించిన నష్టం నుంచి ఇంకా తేరుకోని జిల్లా వాసులకు మళ్లీ తుపాన్ భయం పట్టుకుంది. బంగాళాఖాతంలో ఏర్పాడిన అల్పపీడనం వాయుగుండంగా మారినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నెల 18న తుపాన్‌గా మారే అవకాశం ఉందని, 20 నుంచి 25 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీవ్రంగా నష్టపోయిన రైతాంగం మళ్లీ తుపాన్ అనడంతో ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం ఉదయం నుంచి జిల్లాలో దట్టమైన మబ్బులు కమ్ముకున్నాయి. ఓ వైపు పొగ మంచు.. చలిగాలులు, మరోవైపు వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురుస్తుంది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో 70వేల ఎకరాల్లో వరిపైరుతోపాటు కోట్లాది రూపాయలు నష్టం చేకూరింది. ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయం అందజేయలేదు. 7వేల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేస్తామని ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. జిల్లాలో భారీ వర్షాల కారణంగా భూగర్భజలాలు గణనీయంగా పెరిగి చెరువులకు నీరు చేరాయి. సోమశిల, కండలేరు ప్రాజెక్టుల్లో మాత్రం నీటి పెరుగుదల కనిపించడం లేదు. సోమశిల ప్రాజెక్టులో కేవలం 36 టిఎంసిలు మాత్రమే నీరు నిల్వ ఉంది. రానున్న వర్షాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికార యంత్రాంగం చర్యలు ప్రారంభించింది.

## నిరుద్యోగులకు అండగా ఉంటా..

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ప్రతి నిరుద్యోగి ప్రభుత్వ ఉద్యోగ ఆ లక్ష్య సాధనకు ఆత్మకూరు నియోజకవర్గ యువతకు తోడుగా నిలుస్తానని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో డిగ్రీ ఆపై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత కోసం ఎంఎల్‌ఎ విక్రమ్ రెడ్డి గుంటూరులోని టార్కెట్ ఐఎఎస్ అకాడమి వారి సహకారంతో ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందచేసే విధంగా ప్రణాళిక రూపొందించారు. వివరాలకు 8331817569, 6281505768 నెంబర్లలో సంప్రదించి పూర్తి వివరాలను పొందాలన్నారు.

## ఆరోగ్యశ్రీ బ్రోచర్లు ఆవిష్కరణ

**ప్రజాశక్తి-ఉదయగిరి** : 15వ తేదీ నుండి ప్రతి ఇంటిని సందర్శించేందుకు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ బ్రోచర్లను గండిపాలెం పిహెచ్‌సి వైద్యాధికారిణి శివ కల్పన ఆవిష్కరించారు. శుక్రవారం స్థానిక సిహెచ్ పరిధిలోని గండిపాలెం ప్రాథమిక కేంద్రం పరిధిలోని ఎంఎల్‌హెచ్‌పిలు ఎఎన్ఎంలకు సూపర్‌వైజర్ సిబ్బందికి శివ కల్పన వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ, సిహెచ్.శివకుమారి, ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు చెన్నయ్య, రజీనమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదరాలికి 'సంయుక్త' ఆసరా

**ప్రజాశక్తి-కావలి** : గిరిజన కుటుంబానికి చెందిన నిరుపేదరాలైన నిండు గర్భిణీ యేసురాణి దంపతులు కూలి పనులు చేసుకుంటూ ఉన్నారు. సొంత గృహం కూడా లేక పట్టలు కట్టుకొని జీవిస్తున్నారు. ఈ సందర్భంలో గర్భం దాల్చి ఎటువంటి సహాయం లేకఎన్నో బాధలు పడుతున్న నేపథ్యంలో ల్యాబ్ టెక్నీషియన్ హరీష్ మానవతా దృక్పథంతో సయుక్త సవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర దృష్టికి తీసుకెళ్లిన పిదప, శుక్రవారం సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర అభ్యర్థన మేరకు విశ్రాంత లెక్చరర్ ఎం.వి. ఎన్.ప్రసాద్ రావు దాతృత్వంతో ఒక మంచం ఏర్పాటు చేశారు. అలాగే మరికొందరు దాతలు జస్వంత్ డానియల్, ఒ.శ్రీనివాసులు, కే.శ్రీనివాసులు, మానస, లిఖిత, శాంతివర్ధన్‌ల సహకారంతో బియ్యం, నిత్యావసర వస్తువులు, నగదు అందించారు. కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు, విశ్రాంత బిసి వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఖాదర్ భాషా, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, విశ్రాంత లెక్చరర్ ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ హరీష్, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన చెంచలబాబు

**ప్రజాశక్తి-ఉదయగిరి** : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మాజీ జెడ్‌పి చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చెంచల బాబు యాదవ్ శుక్రవారం విజయవాడలోని బాబు క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకోవడం శుభ పరిణామమన్నారు. చంద్రశేఖర్ రెడ్డి దంపతులు చేరిక జిల్లాలో వైసిపి నుండి వలసల పర్వంకు నాంది పలుకుతుందన్నారు. దాంతో జిల్లాలో వైసిపి ఖాళీ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లినేని రామారావు సమక్షంలో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి చేరడం నియోజకవర్గంలో టిడిపిలో మరింత ఆసక్తి రేపిందని, 2024లో టిడిపి అత్యధిక మెజార్టీ సాధించడం ఉదయగిరి కోటపై పచ్చజెండా ఎగరడం ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావడం ఖాయమన్నారు.

## నూతన బస్సులొస్తే అదనపు సర్వీసులు

**ప్రజాశక్తి-కావలి** : త్వరలో నూతన బస్సులు రానున్నాయని, ప్రయాణికులు కోరుకున్న గ్రామాలకు బస్సులు నడుపుతామని ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో పాల్గొన్న పలువురు తమ గ్రామాలకు బస్సులు నడపాలని కోరారు. తమ డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి స్పందించిన ప్రయాణికులు, ప్రజలకు డిఎం రాపూరు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## మండలానికో ఆరోగ్య కేంద్రం..

**ప్రజాశక్తి-బిట్రగుంట** : కావలి నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల్లో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మిస్తానని పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ తెలిపారు. బోగోలు మండలం నాగులవరం గ్రామంలో శుక్రవారం పసుపులేటి సుధాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్‌క్యాంపులో ఆయన మాట్లాడారు. ప్రముఖ డాక్టర్‌లు ప్రభాకర్ నాయుడు, కోర్ర చంద్రశేఖర్, నాగేంద్ర ప్రసాద్ యాదవ్, గిరి, మహేష్, హరికృష్ణలు పాల్గొని ప్రజలకు సేవలదించారని తెలిపారు. కార్యక్రమంలో పి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పసుపులేటి వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యం, కృష్ణ, పీట్ల ప్రత్యూష కుమార్, ఆయుష్ వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## దుస్తులు పంపిణీ

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్వమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా గ్రామాలలో పనిచేసే పాస్టర్లకు శుక్రవారం నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఆత్మకూరు, అనంతసాగరం, ఎఎస్‌పేట, మర్రిపాడు మండలాల గ్రామాలలో చర్చిల్లో పనిచేస్తున్న అందరూ పాస్టర్లకు దుస్తులు అందజేసినట్లు సంస్థ నిర్వాహకులు ఎడ్వర్డ్ శిరీషా దంపతులు తెలిపారు. ఏటా క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఇలా పాస్టర్లకు దుస్తుల పంపిణీ చేసినట్లు తెలిపారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ ( చేజర్ల )** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నారని చేజర్ల ఎంపిపి తూమాటి విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం రెండోరోజు చేజర్ల సచివాలయం పరిధిలోని తిమ్మాయిపాలెం, బోడిపాడు, చేజర్ల వారి కండ్రిక గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి తెలిపి సైడ్ కాలువలు ఏర్పాటు చేయిస్తారని అన్నారు. సర్పంచ్ ఆవులు వెంకటేశ్వర్లు, మండల వైసిపి నాయకులు బోయిళ్ల మాలకొండారెడ్డి, బోడిపాడు వైస్ సర్పంచ్ రత్నారెడ్డి, రసూల్, వార్డు సభ్యులు పెంచల స్వామి, పెంచల నారాయణరెడ్డి, కళ్యాణ్, పెంచలయ్య, బాలయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌కు ఆర్థికసాయం

**ప్రజాశక్తి-విడవలూరు** : ఇటీవల విడవలూరు మండలం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కే.శ్రీనివాసులుపై దొంగ విచక్షణా రహితంగా దాడి చేయగా గాయపడి నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. స్థానిక ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి శుక్రవారం ఆసుపత్రిలో ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా చికిత్స నిమిత్తం తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నుండి రూ.50వేల ఆర్థికసాయం అందించారు. ఆయనవెంట డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, కోవూరు సిఐ దాసరి వెంకటేశ్వరరావు, విడవలూరు ఎస్ఐ ఎం.ఆంజనేయులు ఉన్నారు.

## నిత్యావసరాలు పంపిణీ

**ప్రజాశక్తి-అల్లూరు**: మండలంలోని తూర్పు గోగులపల్లి గ్రామంలో నివసిస్తున్న 130 చెల్లా యానాదుల కుటుంబాలకు శుక్రవారం ఎఆర్‌డి స్వచ్ఛంద సేవాసంస్థ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఇటీవల మిచాంగ్ తుపాన్ ప్రభావం వల్ల పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న గిరిజనులు గుర్తించిన ఈ సంసథ నేడు వారికి అవసరమైన నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిడిఎ పిఒ మందారాన్ని అక్కడ గిరిజనుల పరిస్థితులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, బాపట్ల సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

**ప్రజాశక్తి-అనంతసాగరం** : రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం ఉద్యోగులతో తాళాలు పగలగొట్టి అంగన్‌వాడీ సెంటర్‌లను తెరవడానికి ప్రయత్నం చేస్తుందని నిరసనగా శుక్రవారం అంగన్‌వాడీలు నల్ల చీరలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్‌వాడీలకిచ్చిన హామీలను నెరవేర్చమని అడుగుతున్నావే తప్ప ఎలాంటి గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా అంగన్‌వాడీ సెంటర్ల తాళాలను బద్దలు కొట్టి సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో తెరిపించడం దుర్మార్గమన్నారు. అంగన్‌వాడీలకు సక్రమంగా నిత్యావసర వస్తువులు సరఫరా చేయలేని ప్రభుత్వాలు అంగన్‌వాడీ పిల్లలను తీసుకొని వెళ్లి మిడ్ డే మీల్స్ ద్వారా భోజనం పెట్టించడం దుర్మార్గమన్నారు. అనంతరం ఎంపిడిఒ మధుసూదన్ రావుకు వినతి పత్రం అందజేశారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్.సాబ్జీ మృతికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మౌనం పాటించి నివాళులర్పించారు. వ్యకాసం జిల్లా కార్యదర్శి పుల్లయ్య, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సునీత, లక్ష్మి, సుబ్బమ్మ, సూర్యకాంత, భాగ్యమ్మ, మర్రిపాడు, అనంతసాగరం మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-మర్రిపాడు** : తూర్పుగోదావరి జిల్లా ఆకివీడు సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్.సాబ్జీ మృతికి ప్రజాసంఘాల నాయకులు సంతాపం ప్రకటిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య మాట్లాడారు. ఆత్మకూరు సిఐటియు కార్యదర్శి శివ, సిఐటియు మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యామలమ్మ అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు లక్ష్మి, మిడ్డే మీల్స్ మండల కార్యదర్శి రాములమ్మ, ఆశా వర్కర్ కామాక్షమ్మ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఉదయగిరి** : అంగన్‌వాడీలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా అంగన్‌వాడీ కేంద్రాలను తెరవద్దని సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మోకాళ్లపై నిరవధిక సమ్మెను కొనసాగించారు. భారత మజ్దూర్ సంఘ్ నాయకులు షేక్ చాంద్‌బీగం మద్దతు తెలిపి అంగన్‌వాడీ డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, నాయకులు రమాదేవి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



ఉదయగిరిలో మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట** : అంగన్‌వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం నాలుగో రోజు మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్‌బీ, అధ్యక్షురాలు శివకుమారి, షాహినా బేగంలు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. జిల్లా ఆటోకార్మిక సంఘం అధ్యక్షులు జయరామిరెడ్డి రాజా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు గడ్డం వెంకయ్య, నాగరాజు, వేగురు వెంకయ్య, కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకట శేషయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు పరశురామయ్య, రైతుసంఘం నాయకులు శీను తదితరులున్నారు.

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ చేస్తున్న సమ్మె శుక్రవారానికి నాలుగవ రోజుకు చేరుకుంది. శుక్రవారం సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో నాలుగు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి పి.రాధమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో తమ నిరసన కొనసాగుతుంద న్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించుకుంటే నిరసన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హాజరత్తయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు, ఎల్‌ఐసి యూనియన్ ప్రభాకర్, రమేష్, టిడిపి నాయకులు సుంకర పెంచలయ్య చౌదరి, పిడికిటి వెంకటేశ్వర్లు, చెరుకూరు తిరుపతి నాయుడు, గోరి షఫీల్, మధు, అంగన్‌వాడీలు రమణమ్మ, కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, విజయమ్మ, మస్తానమ్మ, శ్రీదేవి, పద్మావతి, వెంకటరమణమ్మ, చేజర్ల, ఎఎస్‌పేట, ఆత్మకూరు, సంగం మండలాల అంగన్‌వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కావలి రూరల్** : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను నాలుగు సంవత్సరాలుగా పైబడి పరిపాలనలో ప్రభుత్వం వారి కోర్కెలను పరిష్కరించక పోవడంతో 12వ తేదీ నుండి రాష్ట్ర పిలుపు మేరకు కొనసాగిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాలుగో రోజుకు చేరింది. సమ్మెను బలపరుస్తూ శిబిరం వద్దకు వచ్చి సిపిఎం నాయకులు ఎస్.వెంకయ్య, సిపిఐ నాయకులు బలిశెట్టి వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు కరవది భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వెంకట్రావు, జనసేన నాయకులు సాయి, టిడిపి నాయకులు బాబూరావు మరికొన్ని సంఘాల నాయకులు సమ్మె వద్దకు వచ్చి తమ పూర్తి మద్దతు తెలియజేశారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు అందరూ ఆర్‌డిఓ శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, ప్రాజెక్ట్ నాయకులు టి.మాల్యాద్రి, సిఐటియు నాయకులు క్రిష్ణ మోహన్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రఘు రామయ్య, విజయలత, సుభాషిణి, వజ్రమ్మ, హిమబిందు, కళావతి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-వరికుంటపాడు** : మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 4వరోజు శుక్రవారం కూడా కొనసాగింది. సమ్మెలో యూనియన్ నాయకురాలు రజియా మాట్లాడుతూ తాళాలు పగలకొట్టి సచివాలయ సిబ్బందితో అంగన్‌వాడీలు జరపడం ఎంతవరకు సబబు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

**సమస్యలు పరిష్కరించాలి : కావలి ఉమెన్ ఫోర్స్**

**ప్రజాశక్తి-కావలి** : అంగన్‌వాడీ కార్మికుల న్యాయమైన కోర్కెలను సత్వరం పరిష్కరించాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీల న్యాయమైన కోరికలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఉమెన్స్ ఫోర్స్ బాధ్యులు సి.శారద (కన్వీనర్), ఎస్.ప్రభావతి (ప్రెసిడెంట్), నాగమణి (వైస్ ప్రెసిడెంట్), సుజాత, యశోద, అరుణ, విద్యావతి, కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు.

నిరసన వ్యక్తం చేస్తున్న మహిళాసంఘం ప్రతినిధులు

## మద్యం దుకాణం తొలగించాలి

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు** : జనవాసాల మధ్య మద్యం దుకాణాన్ని తొలగించాలి పోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు శివకుమారి, ఎస్.కె. మస్తాన్‌బీలు హెచ్చరించారు. నెల్లూరు రూరల్ మండలం, శ్రీ సాయి బాలాజీ గోల్డెన్ వెంచర్‌లో మహిళలు ఆందోళన చేస్తున్నారు. ఈ విషయంలో అధికారుల నుంచి ఎటువంటి స్పందన కనిపించలేదు. దాంతో శుక్రవారం సిపిఎం, ఐద్వా ఆధ్వర్యంలో శ్రీ సాయి బాలాజీ గోల్డెన్ వెంచర్ వద్ద మహిళలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు మాట్లాడుతూ జనవాసాల మద్య వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణం వల్ల మహిళల మానప్రాణాలకు రక్షణ కరువైందని మండిపడ్డారు. ఈ వెన్చర్లో మహిళలు తమ సత్తా ఏమిటో చూపుతామని వారు హెచ్చరించారు. మద్యం దుకాణం ఏర్పాటుకు స్థానిక వైసిపి నాయకులు, అధికారులు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. స్థానికులు, సిపిఎం, జనసేన, టిడిపి పలు ప్రజా సంఘాల మద్దతుతో మద్యం దుకాణం ఏర్పాటు ప్రయత్నాన్ని అడ్డుకోబోతున్నామని హెచ్చరించారు. మద్యం వ్యాపారం తోనే రాష్ట్రాన్ని జగన్మోహన్‌రెడ్డి నడిపిస్తున్నారని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదన్నారు. దిశ యాప్ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చి మహిళలకు రక్షణ కల్పిస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి, నివాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేసి మహిళలకు ఎలాంటి రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు వేగూరు వెంకయ్య, ప్రజాసంఘాల నాయకురాలు కాల్తిరెడ్డి రవణమ్మ, ఆటో యూనియన్ జిల్లా నాయకులు మారుబోయిన రాజా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ

విత్తనాలు అందజేస్తున్న మేకపాటి

**ప్రజాశక్తి వరికుంటపాడు** : ఇటీవల జిల్లాలో బీభత్సం సృష్టించిన మిచాంగ్ తుపాన్‌తో తీవ్రంగా నష్టపోయిన బాధిత శెనగ రైతులకు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అందజేశారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని విరువూరు గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తుపాను ప్రభావంతో గ్రామంలో శెనగ రైతులు నష్టపోయారన్నారు. ఈ మేరకు వ్యవసాయ అధికారి ఉన్నతాధికారులు నివేదికను పంపక ప్రభుత్వం వారు శెనగలను మంజూరు చేశారని తెలిపారు. అనంతరం ప్రతి ఇంటి గడపకు తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వంలో లబ్ధి పొందిన వివరాలను కూడా వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమపథకాలు అందజేస్తుందన్నారు. ఈ పథకాలు అందాలంటే జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. జరగబోయే ఎన్నికలలో ప్రతిఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేస్తే జగన్నే ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ అలీ అహ్మద్, మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, జిల్లా కోఆప్షన్ సభ్యులు మాగంటి శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్ పాలకొల్లు తిరుపతరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విగ్రహం ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి-పొదలకూరు** : పొదలకూరులో కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా అధికార పార్టీ నాయకులు స్థానిక సంగం రోడ్డు కూడలిలో కాకాణి రమణారెడ్డి విగ్రహాన్ని పెట్టేందుకు హడావుడిగా ఏర్పాటు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం టీడీపీ మండల అధ్యక్షుడు తలచీరు. మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరి. మల్లికార్జున్ నాయుడు, నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, అక్కెం.సుధాకర్ రెడ్డి స్థానిక తహశీల్దారు, ఎంపిడిఒలకు వినతిపత్రం అందించారు. నిబంధనలకు విరుద్ధంగా విగ్రహం ఏర్పాటు చేస్తున్న వాళ్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు బక్కయ్య నాయుడు, బోగోలు.భాస్కర్ రెడ్డి, పల్లవరపు కృష్ణయ్య, పెంచలయ్య, అలుపూరు. శ్రీనివాసులు, ఆదాల.మురళీ పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన టిడిపి నేతలు

**ప్రజాశక్తి-వరికుంటపాడు** : అమరావతిలో చంద్రబాబు నాయుడు సమక్షంలో ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి టిడిపిలో చేరుతున్న సందర్భంగా వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ ఆధ్వర్యంలో మండలం నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును కలిసి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నామన్నారు. టిడిపి విజయానికి ప్రతిఒక్కరం కష్టపడి పనిచేస్తామన్నారు. ఉదయగిరి మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, తెలుగు యువత ముజే లక్ష్మీనారాయణ, నాదెళ్ల రాజా, శ్రీకాంత్, ఆరెకొండ వెంకటరత్నం, తెల్ల గొర్రెల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హంజాహుస్సేన్ నియామకంపై హర్షం

**ప్రజాశక్తి-ఉదయగిరి**

రాష్ట్ర వైసిపి మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉదయగిరికి చెందిన సయ్యద్ హంజాహుస్సేన్‌ను సిఎం జగన్‌మోహన్ రెడ్డి నియమించడంపై జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి ఎస్థాని, ఉప సర్పంచ్ ముర్తుజా హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనారిటీలలో పార్టీ కోసం కష్టపడి పని చేసినందుకు గుర్తిస్తూ వారికి సముచిత స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిములు అత్యంత పవిత్రంగా భావించే మసీదుల మరమత్తుల కోసం ప్రత్యేక విధాన ప్రక్రియను నడుము బిగించి మసీదుల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక సిఎం జగన్‌మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు.

## పెరుమాళ్ శిల్క్స్ ప్రారంభం

**ప్రజాశక్తి-నెల్లూరు** : నెల్లూరులోని మినీబైపాస్, అన్నమయ్య సర్కిల్ వద్ద కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్ వెడ్డింగ్ మాల్ అతిరథ మహారథులు చేతులు మీదుగా శుక్రవారం ఘన ప్రారంభోత్సవం చేసుకుంది. విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు, జగద్గురు శంకరాచార్య, సాంప్రదాయ శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి శుభారంభం చేశారు. ప్రారంభోత్సవ ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిటీ ఎంఎల్‌ఎ డాక్టర్ పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్, జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్, సింహపురి వైద్య సేవాసమితి ప్రధాన కార్యదర్శి నాగారెడ్డి హరి కుమార్ రెడ్డి, ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేయర్ పొట్లూరి స్రవంతి, డిప్యూటీ మేయర్ జనాబ్ ఖలీల్ అహ్మద్, బిజెపి నేత సత్య కుమార్, ఫౌండర్ అండ్ చైర్మన్ రామ్ రాజ్ కాటన్ కె ఆర్ నాగరాజన్‌లకు పేరుపేరునా వెడ్డింగ్ మాల్ వ్యవస్థాపకులు భయ్యా శ్రీనివాసులు, భయ్యా వెంకట రవి కుమార్, భయ్యా రానా ప్రతాప్, ఫ్యామిలీ మెంబెర్స్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎపిలోనే అతిపెద్ద వెడ్డింగ్ మాల్ మన నెల్లూరులో ఏర్పాటు చెయ్యడం తమకు చాలా సంతోషంగా ఉందని మాల్ వ్యవస్థాపకులు పేర్కొన్నారు.

వెంకటేశ్వరస్వామి విగ్రహం అందజేస్తున్న దృశ్యం

## 16న సర్వసభ్య సమావేశం

**ప్రజాశక్తి-సీతారామపురం** : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 16వ తేదీన బుధవారం మండల పరిషత్ అధ్యక్షురాలి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ మంచికంటి రంగసుబ్బ రాయుడు తెలిపారు. జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు. తాగునీటి సరఫరా, విద్యాశాఖ, వ్యవసాయశాఖ, ఉపాధిహామీ, పంచాయతీ రాజ్, ఇతర సమస్యలపై సమీక్షను నిర్వహిస్తామన్నారు.

## రైతుల విషయంలో నిర్లక్ష్యం తగదు

**ప్రజాశక్తి-బిట్రగుంట** : కావలి కాలువ కింద పంటలు పండిస్తున్న రైతుల విషయంలో నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిర్లక్ష్యం తగదని వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ బోయిన వీరరఘు పేర్కొన్నారు. నీటి విడుదలపై వైసిపి కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. టి.పెంచలయ్య మాల్యాద్రి, మేకల శ్రీను, ఎకె సుందర్ రాజ్, మల్లారెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, సాల్మన్ రాజ్, షమీవుల్లా, పాశం రవి, శేఖర్ యాదవ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## తుపాన్ బాధితులను ఆదుకోవాలి

**ప్రజాశక్తి-అల్లూరు** : మండలంలో మిచాంగ్ తుపాన్‌కు గురైన బాధితులకు ప్రభుత్వం త్వరగా సాయం అందించిన ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం అల్లూరులో బాస్వారెడ్డి శంకరయ్య స్మారక భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తుళ్లూరు గోపాలయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేపడుతున్న నిరసధిక సమ్మెకు సిపిఎం తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పాటి బాస్కర్, సిఐటియు మండల కార్యదర్శి చింతల వెంకయ్య, అల్లూరు టౌన్ కార్యదర్శి షేక్ అబ్దుల్ రషీద్, రైతు నాయకుడు వాత రఘురామిరెడ్డి, నేతగాని రమణయ్య పాల్గొన్నారు.

## వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-కలిగిరి**

కలిగిరి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీరామకృష్ణ శుక్రవారం చలో నెల్లూరు - జైహో 2వ జాతీయ సమ్మేళనం పోస్టర్ల ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్‌నాథ్ మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో జై భారత్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఖదిజ్ఞాసి కార్తికేయ పోలవరపు, జైభారత్ ఎస్‌సి పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శులు ఖదిజ్ఞాసి శ్యాం సుందర్, ఖదిజ్ఞాసి నాగ రాజు, తదితరులున్నారు.

## 19న జాబ్ మేళా

**ప్రజాశక్తి-కోవూరు** : నిరుద్యోగ యువతీ యువకులు 19న కోవూరులో జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని యరభా కృష్ణరెడ్డి అండ్ కౌసల్యమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి పి లక్ష్మి ప్రసూన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మాట్లాడుతూ ప్రముఖ అపోలో ఫార్మసీ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి నుండి డిగ్రీ, డి ఫార్మా, ఎమ్ ఫార్మసీలలో అభ్యసించిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. వివరాలకు 6301529271, 8328101268 సంప్రదించవలసిందిగా కోరారు.

**కొనసాగుతున్న పోస్టల్ కార్మికుల సమ్మె**

**ప్రజాశక్తి-ఉదయగిరి** : అఖిలభారత తపాల ఉద్యోగుల సంఘం గ్రామీణ తపాల ఉద్యోగులు జిడిఎస్, ఎన్ఎఫ్‌పిఇ నెల్లూరు డివిజన్, కావలి బ్రాంచ్, ఉదయగిరి సబ్ డివిజన్ చేపట్టిన సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరింది. స్థానిక సబ్ పోస్టాఫీస్ ఆవరణంలో పెద్ద ఎత్తున జిడిఎస్ అమలపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఒఎస్ పరిధిలోని బిఒలు డి.రామకృష్ణారెడ్డి, యు.ప్రకాశం, అన్ని ప్రాంతాల నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-సీతారామపురం** : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితంగానే దేశంలో భాష ప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికిందని తహశీల్దార్ ఎం.వి.కె.సుధాకర్ బాబు, ఎంపిడిఒ ఎం.రంగసుబ్బరాయుడు పేర్కొన్నారు. శుక్రవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 71వ వర్థంతి వేడుకలు స్థానిక తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహించారు. మద్రాసీలుగా పిలవబడుతున్న తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు రాష్ట్రం కావాలని శ్రీపొట్టి శ్రీరాములు ఉద్యమించారన్నారు.

**ప్రజాశక్తి-కావలి** : వెంగళరావు నగర్‌లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 72వ వర్థంతి కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా 'ఎస్' సేవాసంస్థ అధ్యక్షులు రిటైర్డ్ అధ్యాపకులు ఎం.వి.ఎన్.ప్రసాద్ రావు విచ్చేసి శ్రీ పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను వారి సేవానిరతిని కొనియాడారు. హెచ్ఎం సయ్యద్ హయ్యూల్ హయ్యామ్, ఉపాధ్యాయులు ఐ.శ్రీనివాసులు, సీనియర్ ఉపాధ్యాయులు బి.శాంత కుమారి, అంజాద్‌అలీ, సాబిరా బేగమ్, రజని, సుబ్బయ్య, ఏసురత్నం, మహబూబ్ మస్తాన్, కనకలక్ష్మి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కావలి** : శ్రీ పొట్టి శ్రీరాములు వర్థంతి సందర్భంగా శుక్రవారం కావలి పట్టణం ట్రంకురోడ్డులో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో శుక్రవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడారు. పూల మాలలు వేసి నివాళు లర్పించిన వారిలో ముక్కు మోహన్ రావు, మన్మథ, విజయకృష్ణ, చౌటూరి వెంకటరత్నం, చలంచర్ల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి నివాళులు

**ప్రజాశక్తి-కావలి** : శ్రీపొట్టి శ్రీరాములు వర్థంతి సందర్భంగా శుక్రవారం ట్రంక్ రోడ్డులోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి కావలి పట్టణ ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో పూలమాల లేసి ఘనంగా నివాళు లర్పించారు. అనుమలశెట్టి శివ, గాదంశెట్టి వేణుగోపాల్, సువర్ణ హోమ్ నీడ్స్ శ్రీనివాసులు, ఏల్చూరి రవి, పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, డాక్టర్ పాదర్తి నాగరాజు, కర్నాటి సుబ్బారావు, కోటా రమేష్, చవల రమేష్, చవల మురళి, పబ్బిశెట్టి రాజేంద్ర, గునుపూటి సురేష్, వాయిగండ్ల వెంకటేశ్వర్లు, గుర్రం వంశీ, పవన్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కావలి** : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్థంతి" సందర్భంగా శుక్రవారం కావలి ట్రంక్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి "వాసవి క్లబ్ సెవన్ లైన్స్" ఆర్యవైశ్య మిత్రులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ సభ్యులు వాసవి క్లబ్ సెవెన్ లైన్స్ గౌరవాధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాదర్తి నాగరాజు మాట్లాడారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సెవన్ లైన్స్ సభ్యులు కర్ణాటి సుబ్బారావు, అనుమాలశెట్టి శివ, గాదంశెట్టి వేణుగోపాల్, సువర్ణ హెూమ్ నీడ్స్ శ్రీనివాసులు, ఏల్చూ రవి, ఆర్యవైశ్య మిత్రులు పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, కోటా రమేష్, వాయుగండ్ల వెంకటేశ్వర్లు, గుర్రం వంశీ, చవల రమేష్, చవల మురళి, పబ్బిశెట్టి రాజేంద్ర, గునుపూటి సురేష్, పవన్, ఎన్ వి, తదితరులున్నారు.

**ప్రజాశక్తి-కావలి** : స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శుక్రవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్థంతి సభ నిర్వహించారు. కళాశాల గౌరవ సలహాదారులు నందనవనం మధుసూదన్ రావు ప్రసంగించారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీకర్ల వెంకయ్య, డైరెక్టర్స్ పివిఎస్ ప్రసాద్, ఎం.కొండయ్య, ప్రిన్సిపాల్ టీవీ లుకొథర్, అధ్యాపకులు కాంతారావు, మోహన్ రావు, ఎస్.కె.రఫీ, అక్బర్ జాన్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్** : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం అమరులైన శ్రీ పొట్టి శ్రీరాములు నాటి-నేటితరాలకు ఆదర్శప్రాయులని నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి చెప్పారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వైసిపి కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు 71వ వర్థంతిని కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, మల్లు సుధాకర్ రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

**జనసేన తేధ్వర్యంలో** స్థానిక జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షులు సుజయ్ బాబు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు సుజయ్ బాబు, సుందర్ రామి రెడ్డి, జిల్లా కార్యదర్శి అలియా పాల్గొన్నారు.

**మార్కెట్ కమిటీ తేధ్వర్యంలో** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు నెల్లూరు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని నెల్లూరు ఎఎంసి చైర్మన్ శ్రీ పెర్నేటి కోటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మార్కెట్ సెక్రటరీ ఉమాపతి రెడ్డి, తాటిపర్తి వెంకటేష్, నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వర్థంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, ఆర్ఐ ఖాసీం, సిబ్బంది పాల్గొన్నారు.

## 17న కాపుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాశక్తి-కావలి** : 17వ తేదీ ఆదివారం పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ సమీపంలోని ఏటూరి కల్యాణ మండపంలో కాపులఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు, నియోజకవర్గంలోని కాపు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజా వైద్యులు, కాపు నాయకులు డాక్టర్ ప్రభాకర్ నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక కారొనేషన్ రీడింగ్ రూమ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కాపు నేతలతో కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. దేవరకొండ శ్రీనివాసులు, తోట వెంకట శేషయ్య, సమ్మును వెంకట సుబ్బయ్య, సాదు శ్రీధర్, పాలడుగు వెంకటేశ్వరరావు, పసుపులేటి బాబురావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తోకల వెంకటేశ్వర్లు, రామిశెట్టి కిషోర్, పసుపులేటి బాలు, బెల్లంకొండ వేణు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

**ప్రజాశక్తి-కావలి** : కావలి ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో వికలాంగుల కాలనీలో శుక్రవారం వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్లబ్ ప్రసిడెంట్ రబీన, ఫౌండర్ ప్రెసిడెంట్ భారతి, కార్యదర్శి మమత ఇతర సభ్యులు, వికలాంగుల నాయకుడు మందవ వెంకట రావు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, MOHAMMED RASHIKHA TARANNUM (Old Name), Resident of D.No. 22/2/186, Old Dycus Road, Opp: Fish Market, Nellore-524001, SPSR Nellore dt, AP. Here by declare that I have changed my name as **SHAIK RASHIKHA TARANNUM** (New Name) W/o. SHAIK MUSHTAQ.

**Before the Hon'ble High Court of Judicature at Madras.**

**C.M.A.NO. 2582 of 2021**

**M/s. IFFCO TOKIO General Insurance company Ltd.,**

**Vs.**

**Gowri and 4 others**

**To,**
**Kumar,**
**Son of Munuswamy,**
**No. 24/20, Ramnagar,**
**Dargamitta, Nellore, Andhra pradesh - 517 524.**

Take Notice that the above Appeal will be listed before the Hon'ble Madras High Court on 08-12-2023, at 10.30 A.M., posted for your appearance on or before 22.01.2024, failing which the case will be heard and decided in your absence.

**J Michael Visuvasam**
**Advocate**
**Counsel for Appellant**
**9444251173.**